# బహుళ



## వసుంధర

నాకు శ్రీలక్ష్మి అంటే ఎంతోయిష్టం. ఆమె భర్త చాలా పెద్ద ఆఫీసరు. అయినా సరే అహంగర్వంలేకుండా నాతో స్నేహానికి వచ్చింది.

మా పరిచయం కూడా అనుకోకుండ జరిగింది.

ఒకరోజున మా వారి బలవంతంమీద ఏదో క్లబ్బులో పాటపాడాను. నా పాటకు శ్రోతల చప్పట్లు బాగా లభించాయి. అప్పుడే శ్రీలక్ష్మి నన్ను కలుసుకుని తన్ను తాను పరిచయం చేసుకుని "మీరు పాడిన విధానం చూస్తుంటే మీకు శాస్త్రీయ సంగీతం బాగా వచ్చి ఉండాలి. అవునా?" అనడిగింది.

నేను పెళ్లికి ముందుదాకా సంగీతం బాగా నేర్చుకున్నానని ఆమెకు చెప్పాను.

"అయితే నేను మీ ఇంటికి వస్తాను. అంతంత మాత్రంగా నేర్చుకున్న నా సంగీతానికి సాధన లభిస్తుంది. మీకేమీ ఇబ్బంది ఉండదు కదా!" అందామె.

అలా అడిగినప్పుడు నిజంగా ఉన్నా కూడా ఇబ్బంది ఉంటుందనలేము గదా!

మర్నాడే శ్రీలక్ష్మి మా ఇంటికి కార్లో వచ్చింది.

ఆమెది చక్కనిగొంతు. అయితే సాధన లేక శాస్త్రీయ రాగాలామె గొంతులో లలిత గీతాల్లా పలుకుతున్నాయి. సినిమా పాటలు మాత్రం ఆమె పేరున్న సినీగాయనీ మణుల కంటే చక్కగా పాడుతోంది.

కొంతకాలం పాటు సినిమాపాటలు పూర్తిగా మానేసి శాస్త్రీయసంగీతం మీద దృష్టి పెట్టుకోండి అని ఆమెకు నేను సలహా ఇచ్చాను.

నన్నామె గురువుగా గౌరవించి నా సలహాను పూర్తిగా పాటించింది.

ఆమె సాన్నిహిత్యం నాకెంతో సంతోషాన్నిస్తోంది. ఎందుకంటే ఆమె తన గురించి అతిశయంగా మాట్లాడదు. నన్ను చిన్నబుచ్చదు. ఇరుగు పొరుగులపై నేరాలు చెప్పదు. ఎక్కువగా మేము సంగీతం గురించే మాట్లాడుకునేవాళ్లం.

ఎన్నో విషయాల్లో ఆమెకూ, నాకూ అభిరుచులొక్కటే కావటంవల్ల మా ఇద్దరి మధ్యా స్నేహభావం పెరిగి ఒకరినొకరు నువ్వనుకునే వాళ్లం. ఆమెకూ, మాకూ కుటుంబపరంగా కూడా రాకపోకలు పెరిగాయి.

వయసులో నాకంటే పదేళ్లు పెద్దది. ఆమెకు పెళ్లి చిన్న వయసులో అయింది. అందువల్ల స్కూలుకు వెళ్లే ఇద్దరు మగ పిల్లలున్నారామెకు. నాకింకా పిల్లలు లేరు.

హోదాలో చూస్తే ఆమె భర్త నా భర్త కంటే ఎన్నోరెట్లు పైనున్నాడు. కానీ వారి సంస్కారం గొప్పది కావడం వల్ల నేను, నా భర్త ఎప్పుడూ వారి మధ్య ఇబ్బందిగా ఫీలవలేదు.

కానీ మా వీధిలో మా పరిచయం ఎన్నో చర్చలకు దారితీసింది.

తమకున్న తీరుబడి సమయాన్ని దేశ పరిస్థితులు, సమకాలీన సాహిత్యం వగైరా ప్రయోజనకర విషయాలను చర్చించడానికి వినియోగించే స్థాయికింకా మన మహిళలెదగలేదు. స్వాతిశయం, ఇరుగు పొరుగుల మీద నేరాలు- ఈ రెండే వారి సమావేశాల్లో చర్చాంశాలు. ఈ రెంటినీ చర్చించడానికి వారెంత తరచుగా సమావేశమవుతుంటారో చెప్పలేను.

ఉబుసుపోక కబుర్లు నాకు గిట్టవు. అందుకని నేనెక్కువగా ఎవరితోటీ కలవను. ఆ కలిసే తక్కువ వ్యవధిలోనే నాకు, శ్రీలక్ష్మికీ ఉన్న పరిచయం రకరకాల చర్చలకు దారితీసిందని నాకర్థమయింది.

కొందరు శ్రీలక్ష్మి కన్ను నా భర్తపై పడిందంటే మరికొందరు శ్రీలక్ష్మి తన భర్తకు నన్ను పరిచయం చేయాలనుకుంటోందన్నారు. కొందరు నేను గొప్పవాళ్లకే తప్ప స్నేహం చేయనని నిరసించారు. మరికొందరు నాకు సంగీతం వచ్చునని, స్వాతిశయం ఎక్కువన్నారు.

ఎవరేమన్నా వారు నన్ను ద్వేషించడం లేదని నాకు తెలుసు. వారనుకునే మాటలు కాలక్షేపం కబుర్లలో దొర్లిన మాటలే కానీ వారి హృదయంలోంచి పుట్టిన అభిప్రాయాలు కావు. అందుకే నేను వారి మాటలు పట్టించుకోకుండా ఎప్పటిలాగే తగుమాత్రపు స్నేహభావాన్ని ప్రకటిస్తున్నాను.

తాము విపరీతార్థాలు తీసినప్పటికీ పట్టించుకోనందు వల్లనేమో తమలో తమకే గిల్టీకాన్షస్ ఏర్పడి మా వీధిలోని మహిళలు నన్ను పూర్వం కంటే కాస్త ఎక్కువగానే అభిమానించడం మొదలుపెట్టారు. ఆ అభిమానానికి కారణం బానిస మనస్తత్వమని నాకు తర్వాత అర్థమయింది.

మనకేమీ ఉపకారం లేకపోయినా గొప్పవారిని గొప్పవారైనందుకు గౌరవిస్తాం. మనకేమీ అపకారం చేయకపోయినా లేనివారిని చిన్నచూపుచూస్తాం. ఇది బానిస మనస్తత్వం.

శ్రీలక్ష్మి గొప్పది కావడంవల్ల ఆమెకు సన్నిహితురాలైననేను వారికి గౌరవనీయురాలనైనాను.

అయితే శ్రీలక్ష్మి పరిచయం నాకు కలుగజేసే గొప్ప ప్రయోజనం గురించి అప్పుడు నాకు తెలియలేదు.

ఒక రోజున సంగీత సాధన చేస్తూండగా ఉన్నట్లుండి కళ్లు తిరిగి పడిపోయాను. శ్రీలక్ష్మి కంగారుపడి వెంటనే తన కార్లో నన్ను డాక్టరు దగ్గరకు తీసుకుని వెళ్లింది. ఆమె నన్ను పరీక్షచేసి ఏదో జబ్బు పేరు చెప్పి- రెండు వారాలపాటు మంచం దిగడానికి వీల్లేదంది.

పూర్తి విశ్రాంతి నాకెలా దొరుకుతుంది?

ఇంటినుంచి వచ్చి సాయపడడానికి నాకెవ్వరూ లేరు.

అమ్మకు వృద్ధాప్యం. చాకిరీ చేయలేదు. ఓ అక్కయ్య భర్తతోపాటు రాజస్థాన్లో ఉంటోంది. అన్నయ్య, వదిన ఢిల్లీలో ఉంటున్నారు. ఎవరి హడావుడి వారిది. ఎవరిబ్బందులు వారివి. నాకు విశ్రాంతెలా దొరుకుతుంది?

శ్రీవారి చిన్న ఉద్యోగం. కావాలనుకున్నప్పుడల్లా సెలవుదొరకదు. ఆ సంవత్సరమంతా సెలవు గురించి మాట్లాడొద్దని ఆయన బాస్ చెప్పాట్ట. అయినా సెలవుపెట్టి ఆయన మాత్రం చేసేదేముంది? నాకేమీ సెలవక్కర్లేదు. నా పనులు నేను చేసుకోగలను. నాక్కావలసిందల్లా విశ్రాంతి.

శ్రీలక్ష్మి నన్ను వాళ్లింటికి వచ్చేయమంది. నేనొప్పుకోలేదు. అప్పుడామె మావారికి ఫోన్ చేసి పరిస్థితి వివరించి చెప్పి- "ఇలాంటి పరిస్థితుల్లో మీ ఆవిడ మీ ఇంట్లోనే ఉండాలంటే నేనూ మీ ఇంటికి మకాం మార్చేసి వంట పెట్టాల్సొంటుంది" అని బెదిరించింది.

శ్రీలక్ష్మి ఇంట్లో ఎన్నో సదుపాయాలున్నాయి. ఆమె నాకు సాయపడాలనుకుంటే- ఆమె ఇంట్లో సదుపాయంగా ఉంటుంది. మా ఇంటికి రావడంవల్ల ఆమె చాలా కష్టపడాలి.

ఇవన్నీ ఆలోచించారో ఏమో- మా వారు నన్నామె ఇంటికి వెళ్లమని ఆదేశించారు. అప్పుడు నర్సింగ్ హోం నుంచి ఆమె తిన్నగా నన్ను వాళ్లింటికి తీసుకుని వెళ్లింది.

ఆ రెండు వారాలూ శ్రీవారు వాళ్లింట్లో

ఖంచేశారు. శ్రీలక్ష్మి వైభవమంతా శోదయింది.

నా జీవితంలో ఆ రెండు వారాలూ మరచిపోలేను.

శ్రీలక్ష్మి నన్ను కన్నతల్లిలా లాలించింది. తోడబుట్టిన అక్కలా అర్థం చేసుకుంది. నేను పరాయిచోట ఉన్నానన్న భావన నాకు రానివ్వలేదు. ఆ ఇంట్లో ఉండడం నా వన్కు అనిపించింది నాకు.

ఎన్నో సార్లామెకు కృతజ్ఞత చెప్పుకున్నాను.

కృతజ్ఞత మన దూరాన్ని పెంచుతుంది. అవసరంలో ఒకరికొకరు సాయపడడం మానవత్వం అంది శ్రీలక్ష్మి.

తిరిగి నా ఇంటికి వచ్చేను- దివి నుంచి భువికి దిగినట్లయింది నా పని. ఒకటి రెండు రోజులు మావారు చిన్నబుచ్చుకున్నారు కూడా! అప్పుడు నేను వారితో "సిరిసంపదల మీద నాకు మోజు లేదు. సంతోషం వైభవంలో లేదు. మనసులో ఉంది" అని వారికి నచ్చచెప్పి శ్రీలక్ష్మి మంచి మనసును పొగిడి ఆమె చేసిన సాయానికి బదులుగా మనమేమైనా చేయాలి అన్నాను.

వారు కూడా అందుకు వెంటనే అంగీకరించారు.

అయితే ఆమెకు బదులుగా ఏమివ్వాలమూ అన్న చర్చవచ్చింది.

"ఆమె మనను అయిన వాళ్లుగా భావించింది. అయిన వాళ్లనే విధంగా ఆదరిస్తామో అలాగే ఆదరించాలి". అన్నారు వారు.

బాగా ఆలోచించి ఆమెకు చీర పెట్టాలని

### కోలుకోకు!

'సంవత్సరం నుండీ పరమేశానికి వైద్యం చేస్తున్నాడు డాక్టర్.

"పరమేశం గారు ఇంకో వారం రోజులలో మీరు పూర్తిగా కోలుకుంటారు". అన్నాడు కాంపౌండర్.

"అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలరు"

"సంవత్సరం క్రితం డాక్టర్‌గారు చేపట్టిన ఇంటినిర్మాణం పూర్తయిపోయింది"


\- కె.వి.మధుసూదనరావు

నిర్ణయించుకున్నాం. శ్రీలక్ష్మి హోదా గొప్పది. మేము పెట్టే చీర ఆమె-హోదాకు తగినట్లుగా ఉండాలి. అంటే బాగా ఖరీదైనదై ఉండాలి.

మేము షాపుకి వెళ్లి బట్టలు చూశాం. ఏం చూసినా ఆమె హోదాకు తక్కువే అనిపించింది. మామూలుగా నేను కొనుక్కోవాలంటే ఎంత ఖరీదైనవనిపించే చీరలు శ్రీలక్ష్మి కోసం చూస్తుంటే చౌకరకం అనిపిస్తున్నాయి. చివరకు నేనే ఓ మంచి పట్టుచీర సెలక్ట్ చేశాను. ఖరీదు తొమ్మిది వందల అరవై.

శ్రీవారికి గుండె ఆగింది. వారిజేబులో అంత డబ్బులేదు. అయితే శ్రీలక్ష్మికా చీరయితేనే బాగుంటుందని వారూ అంగీకరించారు.

డబ్బు అరేంజి చేయడానికి నాలుగు రోజులు పట్టింది.




నిజానికి మాకిది చాలా పెద్ద ఖర్చు.

ఆ రెండు వారాల్లోనూ నా మందుల గురించి అయిన ఖర్చు రెండు వదల ముప్పై రూపాయలు. అది శ్రీవారికి ఆఫీసుకువెనక్కిచ్చేస్తుంది. డాక్టరుఫీజు వంద రూపాయలు. అదీ శ్రీవారు ఆఫీసులో మానేజ్ చేసేసారు.

నేనింట్లోనే ఉండి ఉంటే శ్రీవారికి తొమ్మిది వందల అరవై రూపాయలు మిగిలి ఉండేవి.

కానీ శ్రీలక్ష్మి సాయానికి విలువకట్టగలమా?

ఒక మంచిరోజున శ్రీలక్ష్మి కుటుంబాన్ని మా ఇంటికి డిన్నరుకు పిలిచాం. అప్పుడామెకు నేను చీర పెట్టాను.

"ఇదేమిటి?" అంది శ్రీలక్ష్మి ఆశ్చర్యపడి.

"అక్కా నువ్వు నన్ను చెల్లెలిగా అభిమానించావు. నేను నిన్ను గౌరవించవద్దా?" అన్నాను.

అది నాకిష్టమే కానీ నువ్వు నా సాయానికి విలువ కట్టడం లేదుగదా! అంది శ్రీలక్ష్మి భయంగా, అనుమానంగా.

"అక్కా నీ సాయానికి విలువ కట్టగలనా?" అన్నాను.

"నీ మాటలు నేను నమ్మలేను. కానీ నువ్వు నేను, సాయపడ్డానని బదులు తీర్చుకుంటే మాత్రం నాకు బాధగా ఉంటుంది. సాయపడ్డం మానవత్వం. బదులు తీర్చుకోడం వ్యాపారలక్షణం. వ్యాపారంలో మానవత్వముండదు. అది స్నేహితుల్ని కూడా ఒకరికొకర్ని దూరం చేయ గలదు" అంది శ్రీలక్ష్మి.

"అక్కా ఇప్పుడామాటలతో ఈ సంతోష సమయాన్ని వృధా చేయకు" అన్నాను.

శ్రీలక్ష్మి ఎంతో సంతోషంగా చీరను భర్తకు చూపించింది. భర్త కూడా ఇలాంటి మంచి సెలక్షన్ ఎప్పుడూ చేయలేదంది. అయిన వాళ్లెప్పుడూ తనకింత మంచిచీర పెట్టలేదంది. నా కోరికపై అప్పటికప్పుడు చీరకట్టుకుని చూపించింది.

ఆ చీరలో ఆమె సాక్షాత్తు శ్రీమహాలక్ష్మిలా ఉంది.

మా స్నేహం ఎప్పటిలాగే కొనసాగింది.

అయిదారు నెలలు గడిచేక నాలో మళ్లీ అలసట ఛాయలు కనబడ్డాయి. ఈసారి శ్రీలక్ష్మికి చెప్పకుండా డాక్టరు దగ్గరకు వెళ్లాను.

డాక్టరు నన్ను పరీక్షించి నేను గర్భవతినని చెప్పింది.

చాలా సంతోషం కలగింది. అలాంటి అను

మానం నా మనసులో కలిగింది కాని డాక్టరు చెప్పగానే చెప్పలేనంత ఆనందం కలిగింది.

అయితే డాక్టరు నన్ను హెచ్చరిస్తూ కనీసం రెండు నెలలపాటు నీవు జాగ్రత్తగా ఉండాలి. ఎక్కువగా పనులు చేయకూడదు అంది. లేకుంటే గర్భవిచ్ఛేదం కావచ్చునట.

నేను సాయంత్రం శ్రీవారికి విషయం చెప్పాను.

"ఆఫీసుకు వెళ్లేముందు, ఆఫీసునుంచి వచ్చాక నేను సాయపడతాను" అన్నారు వారు.

శ్రీలక్ష్మి వారానికి రెండు మూడు రోజులైనా మా ఇంటికి వస్తూంటుంది. ఆమెకు విషయం చెప్పాను.

"మా ఇంట్లో వచ్చి ఉండకూడదా" అందామె.

"అవసరమైతే ఎలాగూ వస్తాను. ఇప్పుడు బాగానే గడిచిపోతోందిగా- ఏడో నెలలో పుట్టింటికి వెళతాను" అని చెప్పాను.

"సరే కానీ అవసరంలో మొహమాటపడకు" అని మరీ మరీ చెప్పింది శ్రీలక్ష్మి.

అయితే నా దురదృష్టం కొద్ది నెల్లాళ్ల తర్వాత ఓ రాత్రి నా ఆరోగ్యం పాడయింది. శ్రీవారు డాక్టర్ని పిల్చుకుని వచ్చారు.

డాక్టరు నన్ను పరీక్షించి మందులిచ్చి "కంగారు పడాల్సిందేమీ లేదు. పది రోజులపాటు మంచం దిగనివ్వకుండా చూసుకోండి" అని వారికి చెప్పింది.

డాక్టరు వెళ్లిపోయాక "మళ్లీ నీ స్నేహితురాలితో పనిపడేలాగుంది" అన్నారు వారు.

"వద్దండి ఇక్కడ ఇరుగుపొరుగూ నామీద చాలా కోప్పడ్డారు. సాయానికి మేమంతా లేమా అని"! అన్నారు.

నా కళ్ల ముందు తొమ్మిదివందల రూపాయల పట్టుచీర గిర్రున తిరుగుతోంది.

మా వీధిలోని పార్వతమ్మ అనే విధవరాలుంటోంది. ఆమెకు యాభై ఏళ్లుంటాయి. అవసరానికి వాళ్లకూ వీళ్లకూ సాయంచేసి రోజులు వెళ్లబుచ్చుకుంటూంది. ఆమెకు నెల నెలా కొడుకు డబ్బు పంపిస్తూంటాడు. అదామె తిండికి సరిపోతుంది. ఆమె ఇంటిని ఓ వాటా అద్దెకిచ్చింది. తనున్న వాటాలో ఉంటూంది. సాయంచేసినపుడెవరైనా వస్తురూపంలో ఏదైనా ఇస్తూంటారు. డబ్బామె తీసుకోదు.

ఈ పదిరోజులూ పార్వతమ్మ చేత సాయం చేయించుకుంటే తర్వాత ఓ యాభై రూపాయల్లో చీర కొనిపెట్టవచ్చు.

నేను సాయానికి పార్వతమ్మను పిలిచాను.

మధ్యలో శ్రీలక్ష్మి వచ్చి తన ఇంటికి రాలేదేమని నొచ్చుకుని వెళ్లింది.

పదిరోజుల్లో నా ఆరోగ్యం కుదుటపడింది. నేను ముందన్నట్లుగా ఆమెకు యాభై రూపాయల చీర పెట్టాను. ఎంతో సంతోషించిందామె.

ఇరుగు పొరుగూ కూడా తమకు వీలైనంతలో నాకెంతో సాయపడ్డారు.

నేను కుదుటపడ్డాక శ్రీలక్ష్మి నన్నూ, శ్రీవారినీ డిన్నరుకి పిలిచింది.

ఆ రోజామె నాకో చీరపెట్టి "ఇది చెల్లికి అక్కయ్యిచ్చే కానుక" అంది.

ఆ చీర ఖరీదు వెయ్యి రూపాయలకు తక్కువుండదని చూడగానే నాకు తెలిసిపోయింది.

"ఏమిటిది? నేను చేసిందానికి బదులు తీర్చుకుంటున్నావా?" అన్నాను.

మనది అక్కాచెల్లెళ్ల అనుబంధమే అయితే ఇది ఆత్మీయతకు చిహ్నం. కాదనుకుంటే మన మధ్యనున్న వ్యాపార సంబంధంలో నువ్వు నాకో సాయం బాకీ అనుకో అంది శ్రీలక్ష్మి.

ఆమె మాటలు నాకు సూటిగా తగిలాయి.

సాయానికి బదులు తీర్చుకోవాలనుకుంటే అది వ్యాపార సంబంధమవుతుంది. అప్పుడు చీరగా బదులు తీర్చుకునే సాయాన్ని పెతక్కుంటాం. సాయానికి సాయపడ్డం మించి వేరే బదులేముంది!

సాయానికి బదులుగా మరేదైనా ఇవ్వాలనుకునేవారు ఆత్మీయులకూ, ఆత్మీయతకు దూరమైపోరూ?

ప్రస్తుతానికి నాకు బదులు తీర్చేసిందని నాకర్థమయింది. ఇకపై మా స్నేహం ఏ దారిలో నడుస్తుందో నేను నిర్ణయించాలి!

---

# అమ్మోయ్... ముద్దు బాబోయ్ ...ముద్దు

వయసులో వున్న ఓ లేడీ లెక్చరర్ తను పెద్దగా వున్న మరో కుర్ర లెక్చరర్‌తో కలిసి, స్టూడెంట్స్‌తో బొటానికల్ టూర్‌కు అడవుల్లోకెళ్లారు. అసలే చలి. అందులోనూ వయసులో వున్న ఆడది పక్కన మెదులుతుండడంతో ఆ కుర్ర లెక్చరర్‌తో చెప్పుకోడానికి వీల్లేని ఆరాటం మొదలైంది. దాంతో నిర్జనంగా వున్న ఓ ప్రదేశంలో ఎవ్వరూ లేని సమయం చూసి ఆడలెక్చరర్‌ను పొదలమాటుకి లాక్కెళ్లి గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు.

ఆ అమ్మాయి గొడవ గొడవచేస్తూ 'నన్ను రెండు సార్లు గట్టిగా ముద్దు పెట్టుకుంటావా..' అంటూ ఏడుపుముఖం పెట్టింది.

'రెండు సార్లు నేనెక్కడ ముద్దు పెట్టుకున్నాను..' అన్నాడతడు ఆశ్చర్యంగా నోరెళ్ళబెడుతూ.

'మళ్లీ ఇప్పుడు ఇంకోసారి ముద్దు పెట్టుకుంటావు గదా..' అంది ఆ వయస్సు లేడీలెక్చరర్.